APTEL/2008/28200

## తొడగొడుతున్న రాజయ్య

వరంగల్, ఏప్రిల్ 20 : ఓరుగల్లులో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. అవి పక్కదేశం పాకిస్థాన్ వైపు దూసుకెళ్తున్నాయి. స్టేషన్ ఘన్?పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మరోసారి శివమెత్తారు. తన చిరకాల రాజకీయ ప్రత్యర్థి కడియం శ్రీహరిపై నిప్పులు చెరిగారు. మీసం మెలేసి తొడగొట్టిన రాజయ్య కడియం శ్రీహరిని భూస్థాపితం చేసే వరకు వదిలే ప్రసక్తే లేదన్నారు. దమ్ముంటే తన పదవికి రాజీనామా చేసి తనతో పోటీకి దిగాలని సవాల్ విసిరారు. ఒకవైపు మాటల తూటాలు మరోవైపు తనదైన శైలిలో స్టెప్పులేసి గులాబీ శ్రేణుల్లో జోష్ నింపారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ రాజయ్య, దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.


# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం


## కార్యకర్తలను ఆదుకుంటా : దానం నాగేందర్

హైదరాబాద్ : సికింద్రాబాద్ పార్లమెంటరీ ఎన్నికల సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బూతు స్థాయి మరియు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో ఎన్నో కష్టాలు ఉన్నాయి. ఎంతోమంది కార్యకర్తలు బాధపడ్డారు. ప్రజల కష్టాలను, వారి సమస్యలను పరిష్కరించేందుకు తాను ముందుంటానని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే మాగంటి అభివృద్ధిని మరచి మహిళలకు ప్లాస్టిక్ డబ్బాలు పంచుతున్నారని, దీనివలన మహిళలకు ఒరిగిందేమీ లేదని ఆయన పేర్కొన్నారు. మాగంటి గోపీనాథ్ నియోజకవర్గంలో అనేక మందిపై కేసులు పెట్టించి కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. ఆయన హయాంలో కేవలం రౌడీ షీటర్లను పెంచి పోషించారు తప్ప, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. మాగంటి గోపీనాథ్ చిట్టా బయట ఒకటి తీస్తే చాంతాడంత ఉంటుందని దానం నాగేందర్ విమర్శించారు.

సంపుటి: 15 సంచిక : 307 కరీంనగర్ ఆదివారం, ఏప్రిల్ 21, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

## మహానదిలో పెను ప్రమాదం

# 50 మందితో వెళ్తున్న పడవ బోల్తా పలువురు గల్లంతు..



ఒడిశా : పడవ బోల్తా పడడంతో స్థానికంగా ఉన్న కొందరు మత్స్యకారులు ధైర్యం చేసి 40 మందికి పైగా రక్షించారు. గల్లంతైన వారి మృతదేహాలను రెస్క్యూ టీం గుర్తించింది. ఇక జరిగిన ప్రమాదంపై సమాచారం అందుకున్నరాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం అందజేస్తామని ప్రకటించారు. ఒడిశాలోని జార్సుగూడలో ఘోర ప్రమాదం జరిగింది. సుమారు 50 మంది ప్రయాణిస్తున్న ఓ పడవ ఆకస్మాత్తుగా మహానదిలో బోల్తా పడింది. ప్రమాదంలో ఏడుగురు జలసమాధి అయ్యారు. మృతుల్లో ముగ్గురు పిల్లలు, ఒక మహిళ కూడా ఉన్నారని తెలిసింది. ఈ ఘటన అనంతరం అక్కడే ఉన్న స్థానిక మత్స్యకారులు 40 మందికి పైగా ప్రాణాలను కాపాడారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించగా, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విషాద సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. ఒడిశాలోని జార్సుగూడలో పెను ప్రమాదం జరిగింది. మహిళలు, పిల్లలు సహా దాదాపు 50 మంది ప్రయాణికులతో వెళ్తున్న పడవ మహానందిలో బోల్తా పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు చనిపోయారని తెలిసింది. గల్లంతైన వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతుల కుటుంబానికి ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రూ.4 లక్షల సాయం ప్రకటించారు. ఈ సంఘటన జార్సుగూడలోని లఖన్‌పూర్ బ్లాక్ పరిధిలోని శారద సమీపంలోని మహానదిలో జరిగింది. పిల్లలు, మహిళలు ప్రయాణిస్తున్న పడవ కొన్ని కారణాల వల్ల బోల్తా పడింది. బోటు బోల్తా పడడంతో ఒక్కసారిగా ఒక్కసారిగా నీళ్లలో కుప్పకూలింది. అరుపులు, కేకలు వినిపించడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. ఈ విషయం స్థానిక మత్స్యకారులకు కూడా తెలిసింది. స్థానిక మత్స్యకారులు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్‌ను ఘటనా స్థలానికి పంపినట్లు డీజీ ఫైర్ సుధాన్సు సారంగి తెలిపారు. స్కూబా డైవర్ల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. నీటి అడుగున కెమెరాలతో ఇద్దరు స్పెషలిస్ట్ స్కూబా డైవర్లను పంపారు. రక్షించేందుకు భువనేశ్వర్ నుంచి ఝూర్సుగూడకు బృందాన్ని తరలించారు. పడవలో బార్‌ఘర్ జిల్లాలోని బంధిపాలి ప్రాంతానికి చెందిన ప్రయాణికులు ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పడవ బోల్తా పడడంతో స్థానికంగా ఉన్న కొందరు మత్స్యకారులు ధైర్యం చేసి 40 మందికి పైగా రక్షించారు. గల్లంతైన వారి మృతదేహాలను రెస్క్యూ టీం గుర్తించింది. ఇక జరిగిన ప్రమాదంపై సమాచారం అందుకున్న ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ స్పందించారు. పలువురు మృతిచెందడం పట్ల విచారం వ్యక్తంచేశారు. ఆయా కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం అందజేస్తామని ప్రకటించారు. బాధితులకు సరైన చికిత్స అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

## జైపాల్ రెడ్డి, జానా రెడ్డి కాదు.. ఇక్కడున్నది రేవంత్



మెదక్ : ఏడుపాయల దుర్గమ్మ, మెదక్ చర్చి సాక్షిగా నేను మాటిస్తున్నా.. ఆగస్ట్ 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం.. వచ్చే ఏడాది పంటకు రూ.500 బోనస్ ఇచ్చే బాధ్యత నాది.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వంద రోజులకే దిగిపొమ్మని కేసీఆర్ అంటున్నారు.. దిగిపోవడానికి తాము అల్లా టప్పాగా అధికారంలోకి రాలేదని తొక్కుకుంటూ అధికారంలోకి వచ్చామన్నారు. పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పనైపోయిందని కేసీఆర్ అంటున్నారు.. 20 మంది టచ్‌లో ఉన్నారని అంటున్నారు.. కాంగ్రెస్ ఎలా ఖాళీ అవుతుందో నేనూ చూస్తా.. అంటూ సవాల్ చేశారు. కేసీఆర్ మోదీతో కలిసివస్తారో.. ఎవరితో వస్తారో రావాలి.. అని.. ఇక్కడుంది జైపాల్‌రెడ్డి, జానారెడ్డి కాదు.. రేవంత్ అంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్‌ని టచ్ చేస్తే హైటెన్షన్ వైర్‌ని టచ్ చేసినట్టే.. కాంగ్రెస్‌ని టచ్ చేస్తే మాడి మసైపోతారు.. అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డి మెదక్ లో ప్రచారం నిర్వహించారు. మెదక్‌లో ఇందిరాగాంధీ సెంటిమెంట్‌ను పండించిన రేవంత్ రెడ్డి.. ఇందిర తుదిశ్వాస విడిచింది మెదక్ ఎంపీగానే అంటూ పేర్కొన్నారు. ఆమెను మెదక్ గెలిపించింది కాబట్టే అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్, బీజేపీని చూశారు, ఏమైనా అభివృద్ధి చెందిందా.. ఈసారి కాంగ్రెస్‌ని గెలిపించి చూడండి అంటూ పేర్కొన్నారు. బీఆర్ఎస్, కారు పనైపోయింది, ఇక తుక్కుకింద అమ్మడమేనంటూ రేవంత్ విమర్శించారు. పదేళ్లు కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని.. పదేళ్లు రాష్ట్రంలో బీఆర్ఎస్ పవర్‌లో ఉందని.. రెండూ కలిసి మెదక్‌కి చేసింది ఏమైనా ఉందా అంటూ రేవంత్ ప్రశ్నించారు. జెండా, అజెండా మార్చినా రెండూ తోడుదొంగల పార్టీలే అంటూ ఎద్దేవా చేశారు. మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌కి సైతం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. కేంద్ర నిధులతో దుబ్బాకని అభివృద్ధి చేస్తా అన్నారు.. తాము బస్సులేసుకుని వస్తాం, అభివృద్ధి చూపిస్తావా.. దుబ్బాక నుంచి రంగు మార్చి మెదక్ వచ్చారంటూ రేవంత్ పేర్కొన్నారు.

## ట్యాక్స్ సిటీని.. ట్యాంకర్ సిటీగా మార్చిన కాంగ్రెస్



చిక్కబల్లాపూర్ : లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నాటకలోని చిక్కబల్లాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. ట్యాక్స్ సిటీని కాంగ్రెస్ ట్యాంకర్ సిటీగా మార్చిందని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. వ్యవసాయం నుంచి పట్టణ మౌలిక సదుపాయాల వరకు బడ్జెట్‌లో కోత పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ దృష్టి కేవలం అవినీతిపైనే ఉందన్న మోదీ, బెంగళూరు సమస్యలపై కాదన్నారు. అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. కాంగ్రెస్, భారత్ కూటమి పాలనలో కర్ణాటకలో బాంబులు పేలుతున్నాయన్నారు. భజన, కీర్తనలు చేస్తున్న వారిపై దాడులు జరుగుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్న ప్రధాని.. మోదీ లక్ష్యం దేశాభివృద్ధే అన్ని స్పష్టం చేశారు. కాంగ్రెస్ దాడులు చేస్తున్నారు, అభివృద్ధి పనుల్లో బీజేపీ బిజీగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని, భారతీయ బ్యాంకులు సంక్షోభంలో ఉన్నాయని, మోసాలు విదేశీ పెట్టుబడిదారులను ఇబ్బందులకు గురిచేశాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. కానీ నేటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు భారత్‌తో అనుసంధానం కావాలని, భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరుకుంటున్నాయన్నారు. భారతదేశం రికార్డు స్థాయిలో ఎగుమతులు చేస్తోంది. గతంలో భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేది, కానీ ఇప్పుడు భారతదేశం మొదటి ఐదు ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉందన్నారు. 2014కు ముందు చాలా పరోక్ష పన్నులు ఉండేవని ప్రధాని మోదీ అన్నారు. అయితే జీఎస్టీ అమల్లోకి వచ్చాక పరోక్ష పన్నులు తగ్గాయి. ఇది వేల రూపాయలు ఆదా చేయడంలో సహాయపడింది. గతంలో దాదాపు రూ.400 ఉండే ఎల్ఈడీ బల్బు ఇప్పుడు రూ.40 మాత్రమే పలుకుతుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు శరవేగంగా సాగుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. 2014లో మెట్రో నెట్‌వర్క్ 17 కిలోమీటర్లు మాత్రమే ఉండగా ఇప్పుడు అది 70 కిలోమీటర్లకు పైగా పెరిగింది. 2014, 2019లో రికార్డు ఓట్లతో విజయం సాధించామని, దాని ఫలితమే బలమైన ప్రభుత్వమని అన్నారు. ఇప్పుడు 2024లో బలమైన ప్రభుత్వం ఏర్పడితే దేశ ప్రగతికి కీలక నిర్ణయాలు తీసుకోవచ్చని మోదీ అన్నారు.

## వారు అందరూ బీజేపీలోకి వస్తున్నారు.. చివరికి రేవంత్ రెడ్డి కూడా వస్తారు: ఎంపీ అర్వింద్



కాంగ్రెస్ పార్టీ నుంచి ముఖ్య నాయకులు అందరూ వెళ్లిపోతున్నారని, బీజేపీలోకి వస్తున్నారని ఎంపీ అర్వింద్ అన్నారు. ఇవాళ ఆయన జగిత్యాల జిల్లాలో మాట్లాడుతూ.. చివరికి తమ పార్టీలోకి రేవంత్ రెడ్డి కూడా వస్తారని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోపల హిందుత్వం ఉన్నప్పటికీ ఏమీ చేయలేక పోతున్నారని అన్నారు. కాంగ్రెస్ నేతలకు ఎజెండా అంటూ ఏదీ లేదని తెలిపారు. ప్రజలకు ఏం చేస్తారో వారు చెప్పట్లేదని అర్వింద్ అన్నారు. ఓట్లు మాత్రం అడుగుతున్నారని తెలిపారు. సీబీఐని రాష్ట్రంలోకి ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని విభజన చేసిందని అర్వింద్ విమర్శించారు. 370 తీసేస్తామని, త్రిపుల్ తలాక్ తీసుకొస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారని తెలిపారు. దేశంలో ఒకే చట్టం ఉండాలని, దాన్ని ఎందుకు అమలు చేయలేదని అన్నారు. రాజ్యాంగంలో లౌకికవాదం అనే పదాన్ని ఎందుకు పెట్టారని అర్వింద్ ప్రశ్నించారు. 70 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ దేశానికి ఏం చేసిందని నిలదీశారు.

## వరసగా తెలంగాణకు అగ్ర నేతలు.. ఈ నెల చివరి వారంలో రానున్న ప్రధాని మోదీ, అమిత్ షా, నడ్డా



హైదరాబాద్ ఏప్రిల్ 20 : తెలంగాణపై భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఫోకస్ పెంచింది. డబుల్ డిజిట్ టార్గెట్‌గా రాష్ట్రానికి బీజేపీ జాతీయ నేతలు క్యూ కడుతున్నారు. ఇప్పటికే పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ హైకమాండ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. ఇందు కోసం ప్రత్యేక షెడ్యూల్ కూడా రెడీ రూపొందించింది. ఇప్పటికే బీజేపీ అగ్రనేతలు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులు తెలంగాణలో పర్యటించారు. పార్టీ శ్రేణులతో సమావేశమై ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ఇక తాజాగా మరోసారి ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. కొద్దిరోజుల క్రితం తెలంగాణలోని పర్యటించిన ప్రధాని మోదీ ఆదిలాబాద్, సంగారెడ్డి, జగిత్యాల, నాగర్‌కర్నూల్, మల్కాజ్‌గిరి సభల్లో పాల్గొన్న ప్రధాని మోదీ.. ఈ నెల చివరి వారంలో రాష్ట్రంలో పర్యటించబోతున్నట్టు తెలుస్తోంది. మోదీ రాక సందర్భంగా బీజేపీ రాష్ట్ర నేతలు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ల పర్వం ఊపందుకోవడంతో మోదీ పర్యటనను దిగ్విజయం చేసేందుకు కషాయం దళం సిద్ధమవుతోంది. ఎక్కువ సభలు, రోడ్ షోలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు నేతలు. మోదీ సభలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్లాన్ చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల తర్వాత ప్రచారాన్ని మరింత హోరెత్తించేలా బీజేపీ ప్లాన్ చేస్తోంది. రెండో దశ పోలింగ్ తర్వాత వరసగా తెలంగాణకు అగ్ర నేతల క్యూ కడుతున్నారు. ఈ నెల చివరి వారంలో తెలంగాణకు రానున్న ప్రధాని మోదీతోపాటు అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో సభలు నిర్వహించేందుకు రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. వీలైనన్ని ఎక్కువ సభలు, రోడ్ షోలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు.




కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ శనివారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇందులో కరీంనగర్, హుజురాబాద్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎండీ జమీలొద్దీన్ పాల్గొన్నారు.

## తెలంగాణలో కొనసాగుతున్న నామినేషన్ల పర్వం.. దాఖలుకు సిద్ధమైన కీలక నేతలు..




హైదరాబాద్ ఏప్రిల్ 20 : తెలంగాణలో మూడో రోజు నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. ఈ రోజు మరికొంతమంది కీలక నేతలు నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. అయితే రెండోరోజు నామినేషన్లు పోటెత్తాయి. పార్టీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం భారీగా నామినేషన్లు వేశారు. ఇప్పటికే తెలంగాణలో నామినేషన్లు సంఖ్య సెంచరీ దాటింది. చాలా మంది ప్రముఖ నేతల నామినేషన్లు వేశారు. తెలంగాణలో మూడో రోజు నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. ఈ రోజు మరికొంతమంది కీలక నేతలు నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. అయితే రెండోరోజు నామినేషన్లు పోటెత్తాయి. పార్టీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం భారీగా నామినేషన్లు వేశారు. ఇప్పటికే తెలంగాణలో నామినేషన్లు సంఖ్య సెంచరీ దాటింది. చాలా మంది ప్రముఖ నేతల నామినేషన్లు వేశారు. తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాలకు రెండో రోజు పెద్ద ఎత్తున నామినేషన్లు వేశారు. నిన్న ఒక్క రోజే 57 మంది అభ్యర్థులు 69 నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తంగా రెండు రోజుల్లో 117 నామినేషన్లు దాఖలు కాగా, 98 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక పసుపు రైతులతో కలిసివచ్చి ఆయన నామినేషన్ వేశారు. అర్వింద్ నామినేషన్ డిపాజిట్ డబ్బులు సైతం పసుపు రైతులే అందించారు. ఇక కరీంనగర్ పార్లమెంటు స్థానానికి బండిసంజయ్ తరపున కుటుంబ సభ్యులు నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. మక్కా మసీదులో ప్రత్యేక ప్రార్థనల తర్వాత, హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా అసదుద్దీన్ ఒవైసీ నామినేషన్ వేశారు. నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. సికింద్రాబాద్ ఎంపీ సీటు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పద్మారావు గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. పద్మారావు వెంట ఎమ్మెల్యే తలసాని, మాగంటి గోపీనాథ్ వెళ్లారు. ఇక మహబూబాబాద్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బలరాం నాయక్ నామినేషన్ వేశారు. ఇప్పటివరకూ అత్యధికంగా సికింద్రాబాద్ పరిధిలో 10 నామినేషన్లు దాఖలు కాగా.. ఆ తర్వాత నిజామాబాద్‌లో 7, మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్‌లో 6, పెద్దపల్లి, భువనగిరి, మహబూబాబాద్‌లో 5 చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 25 వరకు గడువు ఉండటంతో 17 సెగ్మెంట్లలో ఇంకా పెద్ద మొత్తంలో నామినేషన్లు వేసే అవకాశం ఉందని ఈసీ అంచనా వేస్తోంది.

# 10 సంవత్సరాల పాటు అధికారము లో ఉండి నిరు పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందచేసిన పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ



హైదరాబాద్ వరంగల్ ఏప్రిల్ 20 తెలంగాణ నుండి ఫోకస్ రాష్ట్ర సమితి పరకాల నియోజక వర్గ స్థాయి కార్యకర్తల సమావేశంనకు ముఖ్య అతిథిగ భారత రాష్ట్ర సమితి వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు అధికారము లో ఉండి నిరు పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందచేసిన పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ అని కొనియాడారు ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించింది అని మరచిపోయింది అని విమర్శించారు రేపు రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడి వలే పని చేసి వరంగల్ పార్లమెంట్ లో తెలంగాణ జెండా ఎగుర వేయాలని కోరారు. తల్లి లాంటి భారత రాష్ట్ర సమితి పార్టీ నీ మోసం చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరిన కడియం శ్రీహరి నీ ప్రజలు నమ్మే స్థితిలో లేరని తప్పకుండా వారిని రాబోయే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని అన్నారు. దళిత బిడ్డలారా ఒకసారి ఆలోచించండి తెలంగాణ ఉద్యమ సమయం లో అత్యంత కీలక పాత్ర పోషించిన నాకు ఓటు వేసి గెలిపించండి నేను ఒక కార్యకర్త వలే మీకు పనిచేస్తానని అభ్యర్థించారు. ఈ ఎన్నిక పార్టీని మోసం చేసి వెళ్లిన నాయకులకు భారత రాష్ట్ర సమితి కార్యకర్తలకు మధ్య జరుగుతుంది అని అన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గం లో గులాబి జెండా ఎగిరే వరకు ప్రతి ఒక్కరూ పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ ఉప ముఖ్య మంత్రి తాటికొండ రాజయ్య,ఎమ్మెల్సీలు,పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,బండ ప్రకాష్ బస్వరాజు సారయ్య,మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి,లింగంపల్లి కిషన్ రావు

# నా తల్లిదండ్రులు, భార్య పిల్లల మీద ఓట్టేసి చెబుతున్న నేను రంజిత్ రెడ్డి అన్న గెలుపు కోసం కృషి చేస్తా : స్పీకర్ ప్రసాద్ కుమార్




హైదరాబాద్ వికారాబాద్ ఏప్రిల్ 20 తెలంగాణ నుండి ఫోకస్ : వికారాబాద్ బూత్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న వేం నరేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, రాంమోహన రెడ్డి తన తల్లిదండ్రులు, భార్య, పిల్లల మీద ఓట్టేసి చెబుతున్నాని తాను చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. తాను రంజిత్ రెడ్డి గెలుపు కోసం ఈ ఎన్నికల్లో గట్టిగా పని చేస్తానని వెల్లడించారు. తమ క్యాడర్? కుడా శషబిషలు పక్కనబెట్టి పని చేస్తుందని తెలిపారు. కార్యకర్తల మనుషుల ఏమైనా చిన్న స్పర్థలు ఉ ంటే పక్కన బెట్టాలని సూచించారు. కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు పాటించి రంజిత్? రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శనివారం వికారాబాద్ కాంగ్రెస్ బూత్ కార్యకర్తల సమావేశం పట్టణంలో నర్సింగ్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో చేవెళ్ళ పార్లమెంట్ ఇంఛార్జీ వేం నరేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలని చెప్పారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కీలకపాత్ర బూత్ స్థాయి కార్యకర్తలని చెప్పారు. ఈ ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైన్యంలో పని చేస్తున్నట్టు వ్యవహరించాలన్నారు. కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో రేవంత రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల సంక్షేమ కోసం పెద్దపీఠ వేసిందన్నారు. రైతులకు రుణమాఫీ, మిగిలిన గ్యారెంటీలను అమలు చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ రెడ్డి, ఎంపీపీలు, జడ్పిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరి కృషి తోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచాను : వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ ఏప్రిల్ 20 తెలంగాణ నుండి ఫోకస్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరి కృషి తోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచాను ధనవంతులు, పెట్టుబడిదారులు డబ్బుల వర్షం కురిపించిన లొంగిపోకుండా, వెనకడుగు వేయకుండా నా గెలుపుకు కృషి చేయడంలో పార్టీ సభ్యులందరి కృషి మరవలేనిది అన్నారు వేములవాడలో మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి పున్నం ప్రభాకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలే స్ఫూర్తిగా తీసుకుని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మన అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 6గ్యారెంటీలు అమలు జరుగుతుంది, ఎన్నికల ప్రచారంలో ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం కొనసాగించాలి. రైతులకు 2లక్షల రైతు రుణమాఫీ ఆగస్టులో చేస్తున్నా విషయాన్ని వివరించాలి. వేములవాడ నియోజకవర్గ రైతుల సాగునీటి కష్టాలు త్వరలోనే తీరనున్నాయి. మరికొద్ది రోజుల్లో ఎల్లంపల్లి పనులు ప్రారంభం కాబోతున్నాయి. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇప్పటికే వి.టి.ఏ.డి.ఏ సమావేశం ఏర్పాటు చేసుకున్నాం, పెండింగ్ లో ఉన్న రూ.20కోట్లు నిధులను మంజూరు చేయించుకున్నాం. మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం, తాను కలిసి ఇప్పటికే సీఎంతో చర్చించడం జరిగింది. పెండింగ్ సమస్యల పరిష్కారంతో పాటు యువతకు ఉపాధి ఉపాధి కల్పించే అంశాలపై చర్చించడం జరిగింది. త్వరలోనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజలకు ఎప్పటి నుండో తెలుసు.. కవితనే బతుకమ్మను పుట్టించినట్లు ప్రచారం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 10ఏండ్ల బీజేపీ పనితీరును ఎండగట్టాలి. బీజేపీ చెప్పిన జన్ ధన్ యోజన, 2 కోట్ల ఉద్యోగాలు, క్రూడ్ ఆయిల్ ధరలు, నిత్యావసర ధరలు పెరగడాన్ని ఓటర్లకు వివరించాలి.

# చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్



ఏప్రిల్ 20 తెలంగాణ నుండి ఫోకస్ : కూకట్‌పల్లిలోని ఎమ్మెల్మే ఆరెకపూడి గాంధీ నివాసంలో నిర్వహించిన చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్లలో గెలుపే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహాల గూర్చి వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అహంకారం పెరిగిన కెసిఆర్ ను ప్రజలు పట్టుబట్టి జట్టుకట్టి ఓడించారు

## చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్టు కెసిఆర్ మీద కొట్లాడింది బిజెపి అబద్దాల హోరులో గద్దె నెక్కింది రేవంత్ రెడ్డి



హైదరాబాద్ జహీరాబాద్ ఏప్రిల్ 2 తెలంగాణనుండి ఫోకస్ : జహీరాబాద్ అభ్యర్థి బీబీ పాటిల్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న ఈటల రాజేందర్. ఎల్లారెడ్డిలో ఓబీసీ సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ ముచ్చటగా మూడవసారి కూడా నరేంద్రమోదీ మళ్లీ ప్రధాని కావడం ఖాయం. అలాగే జహీరాబాద్ పార్లమెంటుకు బీబీ పాటిల్ కూడా మూడవ సారి ఎంపీ కావడం ఖాయం. ఒకప్పుడు నేను, బీబీ పాటిల్ కూడా బీఆర్ఎస్ పార్టీలో ఉండేవాళ్లం. అప్పట్లో కేసీఆర్.. తెలంగాణ పట్ల నాకున్న యావ ఇంకెవరికీ లేదన్నాడు. కానీ ఆసారి ఈ మాట చెప్పే అర్హత ఆయనకు లేదు. రెండుసార్లు అధికారం ఇచ్చినా ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు కేసీఆర్. తోటి మంత్రులను, ఎమ్మెల్యేలను కూడా అగౌరవ పరిచాడు. అందుకే బీఆర్ఎస్ పార్టీకి ఓటేసే దానికి విలువ లేనట్లే. ఇప్పుడున్న పరిస్థితుల్లో తెలంగాణకు మంచి జరగాలంటే బీజేపీ పార్టీ నుండి ఎంపీలను గెలిపించాలి. ఇక కాంగ్రెస్ పార్టీ చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్లు, ఎన్నో త్యాగాలు చేసి బీజేపీ కేసీఆర్ తో కొట్లాడితే.. అబద్దపు హామీలతో గద్దెనెక్కారు రేవంత్ రెడ్డి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నాలుగు నెలలు గడిచినా అమలు చేయలేదు. కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే తల నరుక్కుంటా అంటూ బూటకపు మాటలు చెప్పారు. చివరికి హైదరాబాద్ భూములు అమ్ముకుంటే వచ్చిన డబ్బుతో రైతుల రుణమాఫీ కాదు కదా, వాటి వడ్డీలు కట్టడానికే సరిపోయింది. రేవంత్ రెడ్డి అయితే ఏకంగా 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చాడు. అప్పులు తీసుకోని రైతులను రుణాలు కూడా తీసుకోమని చెప్పారు. కానీ ఇప్పటి వరకూ రుణమాఫీ చేయలేదు సరికదా, పెన్షన్లు కూడా ఇవ్వలేకపోయారు. కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తానని అబద్దపు హామీలు చెప్పారు. కానీ ఇవన్నీ తెలంగాణ నుండి 17 ఎంపీలను గెలిపిస్తేనే జరుగుతాయని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని చెప్తున్నాడు రేవంత్ రెడ్డి. శాసన సభలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేదంటూ శ్వేతపత్రం జారీ చేశాడు. కేసీఆర్ అప్పులు మాత్రమే మిగిల్చాడని, చిప్ప చేతికిచ్చాడని ప్రజలకు చెప్పాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఎలాంటి హామీలు నెరవేర్చబోయేది లేదు. కేవలం ఇతర పార్టీల ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టే ప్రయత్నాలు మాత్రమే చేస్తున్నాడు. ఎలాగైనా ఎంపీ ఎన్నికలలో గెలవాలని లేనిపోని మాటలు చెప్తున్నారు. మీ బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌కు ఓటు వేస్తే ఆయన ఎంపీ అయితే నేరుగా ప్రధాని మోదీ వద్దకు పోయి జహీరాబాద్‌కు కావలసిన నిధులు తెచ్చిస్తాడు. మన ప్రధాని మోదీ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడానికి దేశవ్యాప్తంగా 12 కోట్ల టాయిలెట్లు కట్టించారు. కేంద్రప్రభుత్వ సహకారంతో గత ప్రభుత్వం పనిచేసి ఉంటే నేడు తెలంగాణలో పేదలందరికీ పక్కా ఇళ్లు వచ్చేవి. కేంద్రప్రభుత్వం పేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టింది. రైతు బంధు, రైతు భీమా, ఇన్సూరెన్స్ స్కీములెన్నో ప్రవేశ పెట్టారు. రైతులతో పాటు రైతు కూలీలకు కూడా ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టారు. ప్రధాని మోదీ పేదల కోసం ప్రతీ ఒక్కరికీ బ్యాంకు ఎకౌంటు ఉండాలనే ఉద్దేశంతో జన్ ధన్ ఖాతాలు తెరిపించారు. ఈ కారణంగా ప్రతీ చిన్న వ్యాపారి వద్ద, బ్యాంకు ఎకౌంట్ల ద్వారా, ఫోన్ పేల ద్వారా వ్యాపారాలు చేసుకుంటున్నారు. భారత దేశంలో వందల సంవత్సరాలుగా హిందువులు కలలు కంటున్న అయోధ్యరామ మందిర కలని సాకారం చేశారు నరేంద్రమోదీ. కేవలం మూడు సంవత్సరాల కాలంలోనే అత్యంత వైభవంగా రామ మందిరాన్ని నిర్మించి, ఉత్సవాలు జరిపించారు. అమెరికా, రష్యాలను తలపించే విధంగా దేశవ్యాప్తంగా ఎన్నో రోడ్లు వేస్తున్నారు. గతంలో అమెరికాలో మన నాయకులని, సాక్షాత్తూ మన ప్రెసిడెంట్ అబ్దుల్ కలామ్ గారినే చెక్ చేసి అవమాన పరిచారు. అలాంటిది ప్రధాని మోదీ హయాంలో ఆయనకు, భారతీయలకు నీరాజనాలు పలుకుతున్నారు.

# మీ సోదరుడిగా ఆశీర్వదించండి : భువనగిరి ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్

## -మిలో ఒకడిగా జీవితాంతం సేవ చేస్తా
## -పేదల పాలిట దేవుడు కెసిఆర్
## -చిన్న కార్యకర్త స్థాయి నుంచి పైకి వచ్చిన వాడిని



ఆలేరు (ఆత్మకూరు ): మీ బిడ్డగా, మీ అన్నగా...మీలో ఒకడిగా నన్ను ఆశీర్వాదిస్తే జీవితాంతం సేవ చేస్తానని ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని సెగ్మెంట్ ల్లో కారు పార్టీ జోరు మీదుంది. ఎన్నికల ప్రచారంలో గులాబీ పార్టీ దూసుకుపోతున్నది. గత తొమ్మిదన్నరేండ్ల కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని అభ్యర్థి మల్లేష్ ప్రజలను కోరుతున్నారు. ఇందులో భాగంగానే శనివారం ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు మండలకేంద్ర శివారున నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన భారీ రోడ్డు షోలో బిఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ కు మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభించింది. మహిళాలంతా మంగళ హారతులతో నీరాజనాలు పలికారు. జై కేసీఆర్, జై మల్లేశన్న, జయహో బీఆర్ఎస్ నినాదాలతో హోరెత్తించారు. ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు మండలకేంద్రంలో స్థానిక గ్రామశివారున నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన భారీ రోడ్డు షో లో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి మల్లేష్ కు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు,కోలాట బృందాలతో పూలు చల్లుతూ ఆయనకు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.

-ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ స్పీచింగ్ పాయింట్స్ :

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా నన్ను ప్రకటించిన పెద్దలు కెసిఆర్ గారికి హృదయపూర్వక అభినందనలు

ఆశీర్వాదం కోసం మీ గ్రామానికి వస్తే ఇంత ఘనంగా స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.

సుదీర్ఘ పోరాటం ద్వారా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించడంతో పాటు పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే రోల్ మోడల్ గా నిలిపారు. కానీ ఎదో శనికావేశంలో ప్రజలకు మాయమాటలతో నమ్మించి అధికారంలోకి వచ్చింది.

అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ నాలుగు నెలలు గడిచినా ఏం చేయాలో తెలియని అయోమయ పరిస్థితిలో సర్కారు ఉంది. ఒక పక్క ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, మరో పక్క ఎండిపోయిన పంట పొలాలు, పడగండ్లతో పంటా నష్టం, కరెంటు కష్టాలు, వడ్లు కొనుగోలు చేయకపోవడం వంటివాటితో రైతులు, ప్రభుత్వం ఏం సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నది.

# గ్రామ గ్రామాల్లో జోరు ప్రచారం ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్న దూసుకెళ్తున్న మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి



హైదరాబాద్ ఉప్పల్ ఏప్రిల్ 20 తెలంగాణ నుండి ఫోకస్ మల్కాజ్గిరి నియోజకవర్గం: లో మల్లాపూర్ లోన గుల్మోహర్ గార్డెన్స్ లో జరిగిన గుల్మోహర్ గార్డెన్స్ అసోసియేషన్ ఆత్మీయ సమీవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ సమస్యలు నా దృష్టికి వచ్చాయి వాటిని తొందర్లోనే పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తానని ఈ సభాముఖంగా మీకు మాట ఇవ్వడం జరిగింది అనంతరం రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో మల్కాజ్గిరి ఎంపీ గా గెలిపించండి అని అసోసియేషన్ వారిని కోరడం జరిగింది

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.